క్లుప్తంగా

పాత స్థలంలోనే పోస్టాఫీసు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

బుగ్గారం(ధర్మపురి): అందరికీ అందుబాటులో ఉండే పాత స్థలంలోనే పోస్టాఫీసు భవనాన్ని నిర్మించాలని బీజేపీ నాయకులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో పోస్టాఫీసుకు సొంత కార్యాలయ భవనం లేనందున ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్,బెజ్జారపు లవన్,స్తంభంకాడి శ్యాంకుమార్,దివిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



చెట్ల కొమ్మలను తొలగింపజేస్తున్న ఎస్సై

జగిత్యాలక్రైం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని రూరల్ ఎస్సై సదాకర్ అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట నుంచి రూరల్ మండలం కల్లెడ శివారు వరకు ఉన్న జాతీయ రహదారిపై సైన్ బోర్డులను శుభ్రం చేసి, చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణపై ప్రజల్లో కూడా అవగాహన పెరగాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ పాల్గొన్నారు.

వంజరి కులస్తులకు ప్రత్యేక పథకాలు కేటాయించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శంకర్

జగిత్యాలజోన్: వంజరి కులస్తులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు కేటాయించాలని రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ డిమాండ్ చేశారు. జగిత్యాల రూరల్ మండలంలోని వంజరిపల్లెలో సోమవారం సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కుల వృత్తులతో ప్రస్తుతం ఉపాధి పొందే పరిస్థితి లేదని, వంజరి కులస్తులకు ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాపన్న శ్రీనివాస్, లవంగ మల్లేషం, గంగారాం, తిరుపతి, హరీష్, రవి, నాగరాజు, మహేష్‌లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్మికులు

జగిత్యాల: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం చేపట్టిన 29న చలో సిద్దిపేట విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ములాసపు రాజన్న, జిల్లా కార్యదర్శి భారత రమేశ్, సత్యనారాయణ, రాజేశ్, గోలి గంగారాం, భీమయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చొరవతో చెరువులకు నీరు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని చింతలచెరువు, లక్ష్మీసాగర్ చెరువులను నీరు నింపాలని కోరుతూ సోమవారం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు ఏలేటి జలేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మణ్, రాజిరెడ్డి, సాగర్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులు భాస్కర్‌తో మాట్లాడి గ్రామంలో రెండు చెరువులు నింపేందుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆదేశాలివ్వడంతో నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

బల్దియాలో అమృత్ ప్రాజెక్ట్‌పై దృష్టి

- మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు
- 22 అంశాలకు ఏకగ్రీవంగా తీర్మానం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు

రాయికల్: రాయికల్ బల్దియాలో తాగునీటి సమస్య తీర్చేందుకు అమృత్ 2.0 ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, స్థలం కొనుగోలు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. సోమవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు సీసీరోడ్లు, డ్రెయినేజీలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాలపై చైర్మన్, కమిషనర్ దృష్టి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమృత్ ప్రాజెక్ట్ కోసం స్థలాన్ని కొనుగోలు చేసి పనులను తొందరగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు. వార్డుల్లో అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 22 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు కన్నక మహేందర్, మారంపల్లి సా యికుమార్, తురగ శ్రీధర్‌రెడ్డి, వల్లకొండ మహేశ్, అన్వరిబేగం, అనుమల్ల దివ్య, సునీత,సువర్ణ,కాంతారావు, అనురాధ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

కోరుట్ల రూరల్/రాయికల్/కథలాపూర్: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కోరుట్ల మండలం మోహన్‌రావుపేట ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో, కథలాపూర్ మండలం అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో, రాయికల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు బల్మూరి ఆనందరావు, మోహన్‌రెడ్డి, చింతా సురేశ్, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు కొలుగూరి కిషన్‌రావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మైతాపూర్‌లో ఉపాధ్యాయుల నిరసన

కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జగిత్యాల/సారంగాపూర్: జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని డీపీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం వేతనాల కోసం రూ.139 కోట్లు విడుదల చేసిందని, జిల్లాలోని కార్మికులందరికీ వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విజయభాస్కర్

మెట్‌పల్లి: మెట్‌పల్లి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విజయభాస్కర్‌ను నియమించారు. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న అసీఫోద్దీన్ గత బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడగా, అతడిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో కరీంనగర్‌లో పని చేస్తున్న విజయభాస్కర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు.

డైరీ ఆవిష్కరణ

జగిత్యాలజోన్: జ్యుడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిరంజీవచారి, గౌరవ అధ్యక్షుడు ఎండీ.షహీవుల్లాబేగ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన రవాణా శాఖ అధికారులు

జగిత్యాలరూరల్: జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎంవీఐలు రామారావు, అభిలాష్, ప్రమీల, వెంకన్న ఉన్నారు.

ఫిట్‌నెస్ లేకుంటే స్కూల్ బస్సులు సీజ్

ఇబ్రహీంపట్నం: ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఫిట్‌నెస్ లేకుంటే సీజ్ చేస్తామని ఎస్సై అనిల్ అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు వెళ్లే స్కూల్ బస్సులను సోమవారం తనిఖీ చేశారు. ఒక్కొక్క బస్సు రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లను పరిశీలించడంతో పాటు బస్సులో విద్యార్థులు పుస్తకాలు పెట్టుకునే వసతులు, ఫస్ట్‌ఎయిడ్ బాక్కులు, ఫైర్ ఫైటర్స్ ఉన్నావో లేదో అని పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల వాహనాలను సోమవారం ఎస్సై నరేశ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు పరిశీలించడంతోపాటు పాఠశాలల వాహనాలు నడిపే డ్రైవర్ల లైసెన్సులను తనిఖీ చేశారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడుపవద్దని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ పాషా పాల్గొన్నారు.



బస్సులు తనిఖీ చేస్తున్న ఎస్సై అనిల్

సంక్షిప్త వార్తలు

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

జగిత్యాలక్రైం: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ధరలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

మెట్‌పల్లి: కోడిగుడ్డు ధరను పెంచాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కోడిగుడ్డు ధర మార్కెట్‌లో రూ.8 ఉంటే ప్రభుత్వం రూ.5 మాత్రమే చెల్లిస్తుందని ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. తాము రూ.3 నష్టపోతున్నామని, దీనిని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ ధరను చెల్లించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సులోచన, లావణ్య, గంగు, భారతి, శారద తదితరులున్నారు.

మేడిపల్లి: ప్రస్తుతం మార్కెట్ ధరలకు భిన్నంగా ప్రభుత్వం అందిస్తున్న చార్జీలు తక్కువగా ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు మెనూలో కోడిగుడ్లు పెట్టలేమని తెలంగాణ మధ్యాహ్న భోజన నిర్వాహకులు మేడిపల్లి ఎంఈవోకు సోమవారం వినతిపత్రం అందజేశారు.

సాగు భూములకే రైతు భరోసా

పెగడపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు భూములకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు జిల్లా వెటర్నరీ, మండల ప్రత్యేక అధికారి మనోహర్ అన్నారు. మండలంలోని నంచర్ల సోమవారం రైతుభరోసా సర్వేను ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయయోగ్యంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద ఏడాదికి ఎకరాకు రూ. 12 వేలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి విరాళం

పెగడపల్లి: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణం కోసం మండల కేంద్రానికి చెందిన కొత్తకొండ నరేశ్ అనే యువకుడు రూ. 16.016 వేలు సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాస్, ప్రార్థసారథి, గోపి, శ్రీనివాస్‌రావు, రాజు శివస్వాములు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

కథలాపూర్: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. సోమవారం కథలాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రేషన్‌కార్డుల దరఖాస్తుల జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, రేషన్‌కార్డులు జారీ చేయడం నిరంతరంగా ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో మండల నాయకులు పులి హరిప్రసాద్, ఎం.డీ రేహాన్, వంగ మహేశ్, ముదాం శేఖర్, గంగారెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతా నియమాలు తెలుసుకోవాలి

కోరుట్ల: విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతా నియమాలు తెలుసుకోవాలని కోరుట్ల ఎస్సై రాంచంద్ర గౌడ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కాల్వ గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అడ్డగట్ల శ్రీనివాస్, కౌన్సిలర్ ముజాఫర్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుగ్గారం ఎక్స్‌రోడ్డు వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

బుగ్గారం: జగిత్యాల–ధర్మపురి జాతీయ రహదారిపై బుగ్గారం ఎక్స్‌రోడ్డు వద్ద నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండలంలో నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఎస్సై శ్రీధర్‌రెడ్డి పిలుపు మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు వస్తున్నారు. బుగ్గారం ఎంట్రెన్స్ వద్ద రెండు సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత తాండ్ర సత్యనారాయణరావును ప్రత్యేకంగా అభినంధించారు.

పండిట్‌లకు ఘన నివాళి

జగిత్యాల: ఉగ్రవాదుల చేతుల్లో అత్యంత కిరాతకంగా బలైన కాశ్మీరి పండిట్‌లకు సోమవారం భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం నడిమార్గ్ గ్రామంలో సైనిక దుస్తుల్లో వచ్చిన లష్కర్ తోయిబాకు చెందిన ఉగ్రవాదులు కాశ్మీరి పండిట్లను చంపి మారణహోమం సృష్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, సత్యనారాయణ, కాశీనాథం, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యువకుల చేరిక

బుగ్గారం: ధర్మపురి మండలంలోని పలువురు యువకులు సోమవారం ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అప్పం శ్రవణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజ్యాంగం పవిత్రమైంది

జగిత్యాల: రాజ్యాంగం పవిత్రమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ నడ్డా ఆదేశాల మేరకు జనవరి 11 నుంచి 25 వరకు సంవిధాన్ గౌరవ అభియాన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి యాదగిరి బాబు, రాగిల్ల సత్యనారాయణ, దివాకర్, సదాశివ్ పాల్గొన్నారు.

బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదు

మెట్‌పల్లిరూరల్: మైనర్ బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు మెట్‌పల్లి ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. మెట్‌పల్లి మండలం విట్టంపేట గ్రామానికి చెందిన ఓ పదిహేడేళ్ల వయస్సు గల బాలిక ఈ నెల 15న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లలో,చుట్టు పక్క ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో బాలిక తల్లి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక చదువుతున్న కళాశాలలో చదివే ఓ యువకుడు కొంతకాలంగా తన కూతురి వెంట పడుతున్నాడని, ఆ యువకుడే తీసుకెళ్లినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది.

జన్మదిన వేడుకల్లో తల్వార్ ఉపయోగంపై కేసు

మెట్‌పల్లి: పట్టణానికి చెందిన శ్రీధర్‌రావు అనే వ్యక్తి తన జన్మదిన వేడుకలను రాత్రి సమయంలో తల్వార్‌తో రోడ్డు మీద జరుపుకుని న్యూసెన్స్ సృష్టించారని గంట ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. శ్రీధర్‌తో పాటు వెంకటేశ్, కిశోర్‌రావు, రాజేశ్, మణి, రాజులు ఉన్నారని పేర్కొన్నారు.

ఆస్తి ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ఎరువుల దుకాణంలోని ఎరువులను బయట పడేసి నష్టం చేసిన ముగ్గురిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు. రేచపల్లి గ్రామానికి చెందిన యాసాల మల్లికార్జున్, అదే గ్రామానికి మల్లేశంల మధ్య భూ వివాదం నెలకొంది. ఈ భూమిలో మల్లిఖార్జున్ షెడ్‌వేసి అందులో రసాయనిక ఎరువులు కాంప్లెక్స్, యూరియా అమ్ముతున్నాడు. భూవివాదంపై న్యాయం కోసం మల్లిఖార్జున్ కోర్టుకు వెళ్లాడు. కోర్టులో విచారణ కొనసాగుతుండగానే ఆదివారం మల్లిఖార్జున్ దుకాణం షటర్‌లోకి చొరబడి మల్లేశంతో పాటు గంగరాజు, గంగాధర్‌లు ఎరువులను బయటపడేసి, మల్లిఖార్జున్‌ను చంపుతామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో మల్లేశం, గంగరాజు, గంగాధర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగావకాశాలు

జగిత్యాల: టామ్‌కామ్ ఆధ్వర్యంలో ఈనెల 24న 10.30 నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సత్తమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఐలాండ్ దేశంలో నిర్మాణ, ఐటీ, అకౌంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టులకు అప్లై చేసుకునే అభ్యర్థులు కనీస విద్యార్హతలతో పాటు, కమ్యునికేషన్ స్కిల్స్ ఉండాలన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 73967 60224 సంప్రదించాలని కోరారు.

అబుదాబిలో పద్మశాలీల సంక్రాంతి సంబరాలు

రాయికల్: అబుదాబిలోని బాప్స్ హిందు మందిర్ వద్ద సోమవారం పద్మశాలీలు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు గాలిపల్లి జగదీశ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, హల్దీ కుంకుమ పోటీలు ఏర్పాటు చేశారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేశారు. ఒకేవేదికపై పద్మశాలీ కుటుంబ సభ్యులు కలవడంతో పండుగ వాతావరణం నెలకొంది.



సంక్రాంతి సంబరాల్లో పద్మశాలీ కుటుంబ సభ్యులు



పెగడపల్లి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేక మైదానాలు గ్రామాలకు దూరం ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు అటువైపు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ఎందుకు పనికి రాకుండా పోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు చొరవ చూపి క్రీడా ప్రాంగణాల్లో ఆటల పోటీలు ఏర్పాటు చేసి వీటిని వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో, పెగడపల్లి సెల్ నంబర్: 9989773075

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

లబ్ధిదారుల ఎంపికకు వార్డు, గ్రామసభలు

జగిత్యాల: ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, నూతన రేషన్‌కార్డుల మంజూరు, ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా జగిత్యాలలో ఈనెల 21 నుంచి 24 వరకు వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తెలిపారు.

కోరుట్ల: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో వార్డు సభలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 1,2,3, 9,10,11,17,18,19,25,27,28 వార్డుల్లో మంగళవారం వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

కోరుట్ల మండలంలోని నాగులపేట, చిన్నమెట్‌పల్లి,తిమ్మయపల్లె గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెట్‌పల్లి /కథలాపూర్/పెగడపల్లి/ ఇబ్రహీంపట్నం /మల్లాపూర్: రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మోహన్ తెలిపారు. మొదటి రోజు 15,16, 25వార్డుల్లో సభలు ఉంటాయని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయా మండలాల ఎంపీడీవోలు తెలిపారు.

అర్హుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి



సర్వే జాబితాను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

మల్యాల: సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామసభలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం నిర్వహించిన రేషన్‌కార్డుల సర్వేను పరిశీలించారు. సర్వే జాబితాపై ఆరా తీశారు. ఈనెల 21 నుంచి గ్రామసభలు నిర్వహించాలన్నారు. రేషన్‌కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరోమారు దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ స్వాతి, తహసీల్దార్ మునీందర్, ఆర్ఐ రాణి, నాయకులు శనిగరపు తిరుపతి, వీరబత్తిని ప్రసాద్ పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాయికల్: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఈవో రాము అన్నారు. సోమవారం రాయికల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి బోధించాలన్నారు. ఉత్తమ బోధనతోనే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈవో రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేశ్, రవీందర్, మల్లేశం, గంగజమున, సత్యనారాయణ, నాగరాజు, తిరుమల, గంగాధర్, వనిత, శివానందం పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నేరుగా కనెక్షన్



కనెక్షన్ తీసుకుంటున్న స్థానికుడు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్‌లో గుడిసెలో కొందరు ఏకంగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచే అక్రమంగా విద్యుత్ కనెక్షన్ వేసుకుంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కనీసం కూడా పట్టించుకోవడం లేదు. కనెక్షన్ తీసుకోవడం కన్నా ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడున్న ప్రజలకు సైతం ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలి.

సౌదీ నుంచి ఇంటికి చేరుకున్న భీమయ్య

జగిత్యాలక్రైం: జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన చిన్న కుక్కల చిన్న భీమయ్య వీసా గడువు ముగిసినా సౌదీలో ఉండటంతో అక్కడి ప్రభుత్వం జైలులో వేసింది. అతడి కొడుకు కుక్కల సునీల్ బోన్ న్యూరో వ్యాధితో బాధపడుతున్నాడు. తండ్రి వస్తే బోన్ న్యూరో చేస్తామని వైద్యులు తెలిపారు. దీంతో సౌదీలో ఉన్న చిన్నభీమయ్యను రప్పించేందుకు కుటుంబ సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డికి, ఎన్ఆర్ఐ సెల్‌లో వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన ప్రభుత్వం భారత రాయబార కార్యాలయానికి మెసేజ్ పంపడంతో ఎట్టకేలకు చిన్నభీమయ్య అక్కడ పలువురు దాతల సహాయంతో సోమవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన వారిని అరెస్టు చేయాలి

మల్యాల: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిని ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మల్యాలలో సోమవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే దాడులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ బోయినపల్లి మధుసూదన్‌రావు, బద్దం తిరుపతి రెడ్డి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల: మాదిగల మహాప్రదర్శనకు బీసీలుగా మద్దతివ్వాలని, ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని బీసీ కవులు, కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు. జగిత్యాలలో సోమవారం మాట్లాడారు. మాదిగలు వెనుకబడిన మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్నారు. ఫిబ్రవరి 7న మహానగరంలో మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శనకు బీసీలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌సీ జిల్లా అధ్యక్షుడు గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సతీశ్, కిషన్, బాలె శంకర్, ముసిపట్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.